# Worksheets for Class-IV

## 1.తెలంగాణ వైభవం

Medium:- All media | Name:- | Subject:- తెలుగు

I. కింది గేయాన్ని రాగయుక్తంగా పాడండి.

గేయాన్ని వినుటకు ప్లే బటన్ ను నొక్కండి.



తీయ తేనియ సోన నా తెలంగాణ
వీర చరితల కోన నా తెలంగాణ

రామప్ప శిల్పాల - రాజిల్లెడీ సౌరు
నింగి నంటిన తీరు - నిలిచె చార్మీనారు
అడవిలో దేవుడు - భద్రాద్రి రాముడు
ఆదివాసికి దీము - కుంరమ్ము భీముడు

### అర్థాలు:-

రాజిల్లు = ప్రకాశించు

దీము = ధైర్యం

సౌరు = అందం

ఆదివాసి = గిరిజనులు

నింగి = ఆకాశం

### భావం:-

నా తెలంగాణ రామప్ప శిల్పాల అందాలతో ప్రకాశిస్తూ ఉన్నది. అలాగే ఆకాశాన్ని తాకే చార్మినార్ తీరు, అడవిలో దేవుడు-భద్రాచలం లోని రాముడు, గిరిజనులకు ధైర్యం- కొమురం భీముడు.ఇది నా తెలంగాణ గొప్పదనం.